విడవని వాన

- జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాలు
- తొమ్మిది మండలాల్లో కుండపోత వర్షం
- పిట్లంలో అత్యధికంగా 175.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు
- భిక్కనూరులో అత్యల్పంగా 26.5 మి.మీ.
- ప్రధాన ప్రాజెక్టులకు పోటెత్తిన వరద
- నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత
- ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది
- పొలాల్లోకి భారీగా చేరిన వరద
- మునిగిన సోయా, పత్తి, వరి
- వరదల్లో చిక్కుకున్న గొర్రెల కాపర్లు.. కాపాడిన అధికారులు
- రహదారుల వరద.. పలు ప్రాంతాలకు నిలిచిన రాకపోకలు


బిచ్కుందలోని రాజుల్లా బ్రిడ్జిపై వరద


తూంకిపల్లిలో రాకపోకలు నిలిచిపోవడంతో ట్రాక్టర్‌పై సరుకులు తెచ్చుకుంటున్న ప్రజలు

ప్రాంతాలవారిగా నమోదైన వర్షపాతం వివరాలు

మండలం	వర్షపాతం (మి.మీ.)
పిట్లం (పిట్లం)	175.3
హసన్‌పల్లి (నిజాంసాగర్)	164.5
ముగ్దాపూర్ (మహ్మద్‌నగర్)	159.5
నస్రూల్లబాద్	138.3
బొమ్మన్‌దేవునిపల్లి (నస్రూల్లబాద్)	129.0
బీర్కూర్ (బీర్కూర్)	111.8
మేనూరు (మద్నూర్)	109.8
పెద్దకొడప్‌గల్ (పెద్దకొడప్‌గల్)	91.5
జుక్కల్ (జుక్కల్)	88.0
డొంగ్లి (డొంగ్లి)	89.3
నాగిరెడ్డిపేట (నాగిరెడ్డిపేట)	76.0
ఇసాయిపేట (పాల్వంచ)	54.0
పుల్కల్ (బిచ్కుంద)	54.0
కొల్లూరు (బాన్సువాడ)	54.0
మాచాపూర్ (ఎల్లారెడ్డి)	45.0
బిచ్కుంద (బిచ్కుంద)	49.0
రామారెడ్డి (రామారెడ్డి)	44.0

కామారెడ్డి, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కుండపోత వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు జిల్లాను వీడడం లేదు. జుక్కల్, బాన్సువాడ డివిజన్ల పరిధిలో భారీవర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 82.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా పిట్లంలో 175.3 మిలీమీటర్ల వర్షం కురిసింది. అత్యల్పంగా భిక్కనూరులో 26.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పది మండలాల్లో కుండపోత వర్షం కురవడంతో 100 మిల్లీ మీటర్లకు పైగానే వర్షపాతం నమోదైంది. జిల్లాలోనే కాకుండా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన ప్రాజెక్టులోకి వరద పోటెత్తడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల్లోకి భారీ వరద వచ్చి చేరుతోంది. వరదలతో పలు మండలాలు వేల ఎకరాల్లో సోయా, పత్తి, వరి పంటలు నీటమునిగిపోయ్యాయి. మంజీర నది వరదల్లో చిక్కుకున్న గొర్రెల్ను, గొర్రె కాపర్లను అధికారులు రక్షించి ఒడ్డుకు చేర్చారు. జుక్కల్ నియోజకవర్గ పరిధిలో భారీవర్షాలు కురువడంతో ఆ ప్రాంతంలో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

తెగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు

జిల్లాలో కురుస్తున్న భారీవర్షాలకు వరదలు పోటెత్తుతున్నాయి. ప్రధాన రహదారులపై వరదలు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులుగా మారాయి. పలు పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా మండల, గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీవర్షాలకు పలుచోట్ల శిథిలావస్థలో ఉన్న భవనాలు కూలిపోయాయి. జుక్కల్, బిచ్కుంద, మద్నూర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, ఎల్లారెడ్డి, బీర్కూర్, బాన్సువాడ తదితర మండలాల్లోను పలు ఇండ్లు భారీవర్షాలకు కూలిపోయాయి. భారీ వరదలతో జిల్లాలోని జుక్కల్, మద్నూర్, పిట్లం, బిచ్కుంద, బాన్సువాడ, పెద్దకోడప్‌గల్, నిజాంసాగర్ మండలాల పరిధిలో సుమారు 13 కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమైనట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. పెద్దకోడప్‌గల్ మండలం విఠల్‌వాడి-విఠల్‌వాడి తండ మధ్య భారీ వరదకు వంతెన కూలిపోయింది. దీంతో లింగంపల్లి - విఠల్‌వాడి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయ్యాయి. రెడ్డిపేట,కుప్రియల్ గ్రామాలకు వెళ్లే ప్రధానరహదారుల కల్వర్టు కుంగిపోయాయి. పిట్లంలోని కాకివాగు ఉధృతంగా ప్రవహించడంతో కల్వర్టు కుంగిపోయింది. మద్నూర్ మండలం పెద్దతడ్గూర్, జుక్కల్‌మధ్య రహదారిపై వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మద్నూర్ మండలం గోజేగావ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. జుక్కల్ మండలం మ దాపూర్, హంగర్గ రోడ్డుపై వరద ప్రవహిస్తుండడంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. గాంధారి మం డలం సర్వాపూర్,బాన్సువాడ ప్రధాన రహదారిపై వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. కౌలాస్‌నాలా గేట్లు ఎత్తడంతో పెద్దదడ్గి బ్రిడ్జిపైనుంచి వరద పోటెత్తడం తో రాకపోకలు నిలిచిపోయాయి. బిచ్కుంద మండల ం రాజుల్లా బ్రిడ్జిపై నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. పిట్లం ప్రధానరహదారిపై కాకివాగు ప్రవహిస్తుండడంతో నారాయణఖేడ్, పిట్లంలకు రాకపోకలు నిలిచిపోయాయి. బిచ్కుంద మండలం మంజీర నది వరదలో చిక్కుకున్న నలుగురు గొర్రెల కాపర్లను, రూ.కోట్ల విలువైన 656 గొర్రెలను పోలీసులు రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

మునిగిన వందల ఎకరాల పంటలు

జిల్లాలోని భారీ వర్షాలకు వరదపోటెత్తుతోంది. వాగులు,వంకలు ఉధృతంగా (మిగతా 8వ పేజీలో)


ఎరువులను పరిశీలిస్తున్న కలెక్టర్

యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు రావద్దు: కలెక్టర్

కామారెడ్డిటౌన్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): యూరియా పంపిణీలో చిన్న, సన్నకారు రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని మనగ్రోమోర్ దుకాణాన్ని తనిఖీ చేసి ఎరువులను పరిశీలించారు. ప్రైవేట్,ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరాఫరా సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఏఓ మోహన్‌రెడ్డి, ఏడీఏ,ఏవో తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా అందేలా టాన్స్‌పోర్టు ఏర్పాటు

ప్రభుత్వం సరాఫరాచేస్తున్న యూరియా రైతులకు అందేందుకు జిల్లాస్థాయి ట్రాన్స్‌పోర్టు ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్, సీఎస్ రామకృష్ణరావు, వ్యవసాయకార్యదర్శి రఘునందన్‌రావులతో వీసీలో మాట్లాడారు. మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారులు అందరూ పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా సరాఫరా చేస్తున్నామని నానోయూరియావాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ప్రజావాణికి 69 దరఖాస్తులు

కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటుచేసిన ప్రజావాణికి 69 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తుంటారని తెలిపారు. ప్రతీ శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలోకలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్‌నాయక్, కలెక్టరేట్ ఏవో అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

- సివిల్ సప్లయీస్ కమిషనర్ చౌహాన్‌ను కలిసిన ఎమ్మెల్యే


సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్‌తో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సివిల్ సప్లయీస్ కమిషనర్ చౌహాన్‌ను సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లుగా పేదలకు కొత్తరేషన్‌కార్డులు జారీకాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న తర్వాత నూతన రేషన్‌కార్డుల జారీ ప్రారంభమైందని అన్నారు. జారీలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరడంతో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కన్నాపూర్ వాగుపై వంతెన నిర్మిస్తాం..

రామారెడ్డి: మండలంలోని కన్నాపూర్ వాగుపై వంతెనను నిర్మిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు బ్రిడ్జి వద్ద వరద ఉధృతి పెరగడంతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే స్పందించారు. వంతెన విషయమై మంత్రితో చర్చించి, హెచ్‌ఎంప ప్రాజెక్టు కింద కన్నాపూర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తిచేశామని, ఆర్‌అండ్‌బీ డీఈ బాలలింగంతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వరదలో చిక్కిన వారిని కాపాడిన పోలీసులు


నదిలో చిక్కుకున్న గోర్లకాపరులను బయటికి తెచ్చిన అధికారులు

బిచ్కుంద, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో వరద ప్రవాహం పెరిగి మండలంలోని శెట్లూర్ గ్రామ పరిధిలోని మంజీరలో నలుగురు గొర్ల కాపారులు, దాదాపు 656 వరకు గొర్రెలను పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కాపాడాయి. మద్నూర్‌ఫైర్ స్టేషన్ నుంచి ఏడుగురు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోగా రెండు పడవలతో 14మంది సభ్యుల ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం, వినోద్‌కుమార్ ఆర్‌ఎస్‌ఐ నేతృత్వంలోని 24 మంది సభ్యుల 7వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం, కామారెడ్డి నుండి నలుగురు ఫైర్ స్టేషన్‌బృందం రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. రాజుల్లవాగు బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించి రాకపోకలు నిలిచిపోగా మిషన్ కల్లాలి గ్రామం వద్ద లోలెవల్ వంతెన పైనుంచి నీళ్ల ప్రవహించి గుండెకల్లూరు, లచ్చన్, ఖత్‌గావ్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను సబ్‌కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్ఐ మోహన్‌రెడ్డి పరిశీలించారు.

కోనాపూర్ ఊరచెరువుకు బుంగ

- పరిశీలించిన అధికారులు


బుంగను పరిశీలిస్తున్న అధికారులు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలోని ఊర చెరువుకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బుంగ పడటంతో సోమవారం ఇరిగేషన్ ఏఈ నితీష్, పంచాయతీ కార్యదర్శి భరత్, మాజీ సర్పంచ్ వెంకట రమణారావు దేశ్ముఖ్ పరిశీలించి బుంగకు తాత్కాలికంగా మరమత్తులు చేపట్టి పూడ్చివేశారు. అనంతరం గ్రామంలోని పురాతన ఇండ్లను పరిశీలించి, పూరాతన ఇండ్లలో నివసిస్తున్న వారిని వెంటనే ఖాళీ చేసి సురక్షిత ఇళ్లలో నివాసం ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ పల్లవి, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాగు దాటి.. రోగులకు మందులిచ్చి

మద్నూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): భారీవర్షాలతో వరదలకు గ్రామీణ ప్రాంతాలలోనీ ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. దీంతో డోంగ్లి పీహెచ్‌సీ పరిధిలోని ఆశావర్కర్లు గ్రామస్థులకు కావాల్సిన మందులను వాగులోంచి నడుచుకుంటూ వెళ్లి అందజేస్తున్నారు. లింబూర్ సబ్ సెంటర్ పరిధిలోని ఆశావర్కర్లు వాడి గ్రామానికి వాగులోంచి దాటుకుంటూ మందులు తీసుకెళ్తున్నారు. గత మూడురోజులుగా భారీవర్షాల నేపథ్యంలో మండలంలోని లింబూర్-వాడి మధ్య వాగు రావడంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతోపాటు సోనాల-లింబూర్ గ్రామానికి సైతం రాకపోకలు స్తంభించాయి. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.


వాగు దాటుతూ మందులు తీసుకెళుతున్న ఆశా వర్కర్లు


వరద ప్రభావిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

వరద ప్రాంతాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

మద్నూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తడిహిపర్గా, గోజేగావ్, గ్రామాల మధ్యలో ఉన్న లోలెవెల్ వంతెనలపై నుంచి వరద రావడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను సోమవారం బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. గ్రామాల ప్రజలతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్నాయని, ప్రజలు ఇంటి నుంచి బయటకు రావొద్దని సూచించారు. జుక్కల్, మద్నూర్ మండలాల మధ్య గ్రామాల మధ్యలో వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయని, వర్షాలు తగ్గేవరకు ఎవరు ప్రయాణాలు చేయొద్దని కోరారు. సబ్‌కలెక్టర్‌తో పాటు మండల తహసీల్దార్ ఎండీ ముజీబ్, ఎంపీడీఓ రాణి, మండల ఎస్‌హెచ్‌వో విజయ్, ఆర్‌అండ్‌బీ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులుతీరిన రైతులు


యూరియా సొసైటీకి వచ్చిన రైతులు


ఆధార్ కార్డులతో వచ్చిన రైతులు

దోమకొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు బారులు తీరారు. మండలకేంద్రంలోని సొసైటీ వద్ద సోమవారం ఉదయం రైతులు యూరియా కోసం పెద్దఎత్తున చేరుకుని క్యూ కట్టారు. అధికారులు వారి ఆధార్‌కార్డు నెంబరు నమోదు చేసుకుని ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల యూరియాను అందజేశారు. రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దోమకొండలో యూరియా సమస్యను ఉన్నతాధికారులు పరిష్కరించాలని వారు కోరారు.

గ్రామాల్లో గోడలపై అధికారుల ఫోన్ నెంబర్లు

రామారెడ్డి, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిద్ద, ఉప్పల్వాయి, మోషంపూర్, పోసానిపేట్, కన్నాపూర్, ఇసన్నపల్లి తదితర గ్రామాల్లో, తండాల్లో గ్రామపోలీసు ఫోన్ నెంబర్లు, ఎస్సై ఫోన్ నెంబర్ రాయించారు. ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ తండాల్లో అనుమానితులు ఎవరైనా తిరిగినా, ఆందోళనలు చేసినా తమకు సమాచారం అందించాలని పలు సలహాలు, సూచనలను వివరించారు.



గోడలపై రాయిస్తున్న దృశ్యం

సిద్ధరామేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

- జిల్లా నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు
- స్వామివారికి ప్రత్యేక పూజలు


స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


ఆలయంలో అర్చనలు నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయానికి శ్రావణమాస చివరి సోమవారం పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుండే కాకుండా మెదక్, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాల నుంచి, మహారాష్ట్ర, కర్ణాటక నుండి భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుండే ఆయాప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి చేరుకుని మూలబావి వద్ద స్నానాలు చేసి క్యూ కట్టి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు శ్రీ సిద్ధరామేశ్వర స్వామివారికి, మాతాభువనేశ్వరీ అమ్మవారిని తీరొక్క పూలతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కొడెలు కట్టి, గండదీపాలు తీసి, పుట్టువెంట్రుకలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం నుండి ఆలయ అన్నప్రసాదశాలలో మధ్యాహ్నం నుండి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బస్వాపూర్ ఉమామహేశ్వర ఆలయంలో

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ చివరి సోమవారం సందర్భంగా స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గ్రామస్థులు, భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో యూత్ పర్ యూనిటీ ఆధ్వర్యంలో ప్రతినిధులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, యూత్‌ఫర్ యూనిటీ ప్రతినిధులున్నారు.

సబ్సిడీపై పనిముట్లు

- రైతులు దరఖాస్తు చేసుకోవాలి

సదాశివనగర్, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందజేస్తోందని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి సోమవారం తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో విడుదల చేశారు. బ్యాటరీ, ఫుట్, మ్యానువల్ స్పేయర్ 161, పవర్ నాప్‌సాక్ స్ప్రేయర్లు 24, రోటావేటర్లు 12, సిడ్ కంఫర్టిలైజర్ డ్రిల్ 2, డిస్క్ హిరో, కల్టివేటర్లు, ఎంబీ ఫ్లౌ, కేజీవీల్స్ 12, పవర్ వీడర్ 1, బ్రష్‌కట్టర్ 2, పవర్‌టిల్లర్ 1, మక్కలు ఓలుచు యంత్రాలు 2 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సన్న, చిన్నకారు రైతులు ఎస్టీ, ఎస్సీ రైతులకు 50శాతం, మిగితా ఏ రైతుకైనా 40వాతం సబ్సిడీపై అందజేస్తామని తెలిపారు. కావాలనుకున్న రైతులు ఏఈవో వద్ద పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, ఫొటో, ఆర్సీకి దరఖాస్తు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు.

‘98 శాతం నట్టల నివారణ మందు పంపిణీ చేశాం’

సదాశివనగర్, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ పీహెచ్‌సీ పరిధిలో 98వాతం నట్టల నివారణ మందును పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణి అస్మా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 11న 1 నుంచి 19సంవత్సరాల బాలబాలికలకు ఈ మందును వేశామని, ఆ రోజు తప్పిపోయిన వారిని గుర్తించి వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు నానో యూరియాను వాడాలి

దోమకొండ, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు తమ పంటలకు నానో యూరియాను వాడాలని మండల వ్యవసాయాధికారిణి మణిదిపిక అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ లిక్విడ్‌రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని, దీని రవాణా, నిల్వ వినియోగం సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రైతులు నానో యూరియాను వాడటంతో అన్ని రకాలుగా లబ్ధిపొందవచ్చని సూచించారు.

జీపీ సిబ్బందికి రెయిన్‌కోట్ల పంపిణీ

దోమకొండ, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాందాపూర్ గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్యదర్శి కల్యాణ్ మాట్లాడుతూ వర్షం ఎక్కువగా ఉండడంతో కార్మికుల ఆరోగ్యం కాపాడుకోవాలని సభ్యులు, శానిటేషన్ కిట్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, రాజు ఉన్నారు.


రెయిన్‌కోట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

క్రైం సమాచారం

అదుపుతప్పి బోల్తాపడిన కంటైనర్


రెండు భాగాలుగా విడిపోయి నుజ్జునుజ్జయిన కంటైనర్

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై అదుపు తప్పి కంటైనర్ వాహనం రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో ఆర్మూర్ నుంచి హైదారబాద్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ఎండి మలిక్ రహమాన్ ఉటాఉటిన పోలీస్‌లతో ఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో కంటైనర్ వాహనం రెండు విభాగాలుగా విడిపోయి నుజ్జునుజ్జయింది. ఎస్సై, పోలీసులు రోడ్డుకు అడ్డంగా బోల్తాపడిన కంటైనర్ వాహనాన్ని జేసీబీ క్రేన్‌తో రోడ్డుపై నుంచి పక్కకి నెట్టించారు. ఆర్మూర్ నుంచి డిచ్‌పల్లి వైపు వెళ్తున్న వాహనాలను అర్గుల్ సర్వీస్ రోడ్డు మీదుగా హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారి మీదుగా వాహనాలను మళ్లించి తరలించారు. ఉత్తర ప్రదేశ్ నుంచి సీడ్ వడ్ల సంచుల లోడ్‌తో మేడ్చల్‌కు వెళ్తుండగా అర్గుల్‌వద్ద అదుపుతప్పి కంటైనర్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. దీంతో ఎస్సై మాలిక్ రహ్మాన్ పోలీసులు కలిసి జాతీయ రహదారిపై బోల్తా పడిన కంటైనర్ వాహనాన్ని తొలగించి వాహనాల రాకపోకలను క్లీయర్ చేశారు.

ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష

ముప్కాల్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ముప్కాల్ గ్రామానికి చెందిన అల్జాపూర్ సాయినాథ్ న్యూసెన్స్ చేయడం పట్ల అతనిపై కేసునమోదు చేసి ఆర్మూర్ సెకండ్ క్లాజ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా అతనికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు.

అక్రమంగా ఆసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

భీమ్‌గల్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలోని కప్పల వాగు నుంచి ఆసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సం దీప్ తెలిపారు. సోమవారం సిబ్బందితో కలిసి భీమ్‌గల్ పరిధిలోని పహారా నిర్వ్వాస్తున్న క్రమంలో బడాభీమ్‌గల్ ఎక్స్ రోడ్డు ఏపీ 01ఏఏ2310 నంబర్ గల ట్రాక్టర్ ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్ సంతోష్‌ను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్‌తో పాటు యజమాని శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

భూవివాదంలో ఆరుగురికి జైలు

నిజామాబాద్‌లీగల్/మోర్తాడ్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భూవివాదంలో ఆస్తినష్టం కలిగించి కులం పేరుతో దూశించిన ఆరుగురికి ఐదేళ్ల సాధారణ జైలుశిక్ష విధిస్తూ నిజామాబాద్ రెండో అదనపు జిల్లా (ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ) కోర్టు న్యాయాధికారి టి. శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. పీపీ బంటు వసంత్ తెలిపిన వివారాల ప్రకారం.. మోర్తడ్ మండలంలోని రామన్నపేట కు చెందిన పోషయ్య కు.. చిన్నమ్మ, బాబాయికి పిల్లలు లేరు. వారి ఆలనాపాలనా పోషయ్య కుటుంబం చూపుకునేది. వారి మరణాంతరం వారి ఇంటి కోసం కోర్టును ఆశ్రయించగా కోర్టు పోషయ్యకు ఆస్తి చెందుతుందని తీర్పునిచ్చింది. బాజిరెడ్డి రమాకాంత్, అరిగెల జనార్ధన్, కోమనాపల్లి మల్లేష్, పాలెం గంగాధర్, కాకి విజయ, కుంటం రాధ 2015 జూన్19న ఇంటిని కూల్చే ప్రయత్న చేశారు. అడ్డుకున్న పోషయ్యను కులంపేరుతో దూషించి, ఇంటిని ధ్వంసం చేశారు. దీంతో మోర్థాడ్ పోలీసులకు పోషయ్య ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయగా, న్యాయాధికారి మొదటి ముగ్గురికి 5ఏళ్ల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.5000 జరిమనా, తర్వాతి ముగ్గిరికి 5ఏళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3000 జరిమనా విధిస్తూ తీర్పుచెప్పారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నవీపేట,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో బోదాసు ఎల్లయ్య(50)అనే వ్యక్తి చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎల్లయ్య చెరువులో తామర పూలను తెంపి విక్రయించే వాడని ఈ నెల 10న చెరువుకు వెళ్లి అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదని అన్నారు. సోమవారం స్థానిక రైలు పట్టాల సమీపంలో ఉన్న కుంట వద్ద ఎల్లయ్య దుస్తులు కనిపించగా మధ్యాహ్నం అతడి మృతదేహం నీటిలో తేలిందని పేర్కొన్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉందని, మృతుడి భార్య గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో లెక్చరర్ మృతి

కోటగిరి,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి):కోటగిరి ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో వృక్షశాస్త్రం లెక్చరర్‌గా పని చేస్తున్న సంతోష్ గుండెపోటుతో మృతి చెందాడు.నవీపేట మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన సంతోష్ కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2010నుండి లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. చికిత్సనిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కుతరలించారు.హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా తెలిపారు. లెక్చరర్ మృతి పట్ల అధ్యాపకులు సంతాపంవ్యక్తం చేశారు.

చేపల వేటకు వెళ్లి నిండు ప్రాణం బలి

రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అంటూ కుటుంబీకుల ధర్నా

నసురుల్లాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్ మండలంలో దుర్కి గ్రామ మాంధారి చెరువు అలుగులో వేటకు వెళ్లి ఓ వ్యక్తి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దేశాయి పేట గ్రామానికి చెందిన గుడిసె రాజు (28) సోమవారం ఉదయం అలుగులో చేపలు పట్టడానికి వెళ్ళాడు. 765 డి జాతీయ రహదారులు జరుగుతున్న నేపథ్యంలో మొరం వేసి నూతన రోడ్డును నిర్మించారు. అలుగు కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పైప్‌లైన్ మీద నుండి మొరం కొట్టుకుపోయింది.. దీనితో గమనించని మృతుడు చేపల కోసం అలుగులోకి దూకగా నీటి ఉధృతానికి పైప్లైన్ కింద చొచ్చుకు పోయి ఇరుక్కుపోయారు. దీంతో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పోలీసులు గజ ఈతగాళ్లు వచ్చి జెసిబి సహాయంతో పైప్‌లైన్ తొలగించగా మృతుడి శవం లభ్యమైంది. 765డి కాంట్రాక్టర్ రోడ్డు పనులు నత్తనడగాన సాగడం వలననే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబీకులు, గ్రామస్తులు కాసేపు ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సముదాయించగా శాంతించారు. ఎస్ఐ రాఘవేంద్ర మృతుడి భార్య గుడిసె అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఓ కూతురు, భార్య ఉంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నసురుల్లాబాద్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన జల్లా నరసింహులు (57) ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జల్లా నర్సింలు కాంశేట్ పల్లి గ్రామ కల్లు దుకాణంలో కూలి పని చేసేవాడని, కూలి పని ముగించుకుని ఆదివారం రాత్రి సైకిల్ పై ఇంటికి తిరుగు ప్రయాణమై వెళుతున్న సమయంలో నసురుల్లాబాద్ నుండి బాన్సువాడ వైపు వెళ్తున్న వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.. నర్సింలు భార్య జల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా మృతుడికి ఒక కొడుకు ఉన్నాడు.

తెలంగాణ ఛత్రపతి సర్వాయి పాపన్న

- ఘనంగా జయంతి ఉత్సవాలు
- మహనీయుడి విగ్రహాలకు పూలమాలలు


నందిపేటలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు


పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్


భిక్కనూరు..


వేల్పూర్‌లో ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించారు. గౌడ సంఘ నాయకులు వక్తలు మాట్లాడుతూ.. సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ 375వ జయంతి నిర్వహిస్తూ పాపన్న చేసిన సేవలను కొనియాడారు. మొగల్ రాజులతో పోరాడి బహుజనుల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు.


నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

నందిపేట/ఆర్మూర్/డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్/ వేల్పూర్/ మోర్తాడ్/సాలూర/ రెంజల్/ జక్రాన్‌పల్లి/ నవీపేట/ ముప్కాల్/భిక్కనూరు/పెద్దకొడప్‌గల్‌కామారెడ్డిటౌన్ /కామారెడ్డిరూరల్/దోమకొండ,(బీబీపేట)/పాల్వంచ /పిట్లం/ఎల్లారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని ఆర్మూర్ బైపాస్ రోడ్డులో అంబేడ్కర్ చౌరస్తా వద్ద సోమవారం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సార్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ సర్వాయి దక్కన్ సామ్రాజ్యాన్ని పరిపా లించిన పాలకుల్లో రెండవ స్థానంలో నిలిచారని, గౌడ్ కులస్తుల అభివృద్ధికే కాకుండా బహుజనులందరి అభివృద్ధికి ఆయన కృషి చేశారని వివరించారు.


మోర్తాడ్‌లో ..


బాల్కొండలో..


దోమకొండలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ఎల్లారెడ్డిలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం

నిలిచిన రాకపోకలు


రాణంపల్లిలో కోతకు గురవుతున్న చెరువు


రోడ్డు పై చెట్టును తొలగిస్తున్న వీడీసీ సభ్యులు

ఆర్మూర్/ వేల్పూర్/ రుద్రూరు/ నవీపేట/ మద్నూర్/ పిట్లం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలో కాలనీవాసులకు ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్ల గుంతలు పడి వర్షపు నీరు నిలవడంతో బురద కారణంగా రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. 2018 పెర్కిట్, మామి డిపల్లి, కొటార్మూర్ గ్రామాలు ఆర్మూర్ మున్సిపల్‌లో విలీనమైన వారి ఇక్కట్లు తొల గడం లేదని వాపోతున్నారు.ఆర్మూర్ పట్టణంలో, పాత జాతీయ రహదారిపై కొంతవరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.కానీ శివారు కాలనీలో అభివృద్ధి అలాగే ఉంది. పెర్కిట్ గురడిరెడ్డి సంఘం ముందు నుంచి హౌజింగ్ బోర్డు మీదుగా జిరాయత్‌నగర్ వరకు బీటీ రోడ్డు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొంత వరకే పెర్కిట్ సొసైటీ వరకే రోడ్డు వేసి అసంపూర్తిగా ఉంచారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పెర్కిట్, మంథని, దేగాం గ్రామస్తులకు బాల్కొండ, నిర్మల్, మెట్‌పల్లి వైపు వెళ్లడానికి సమీప దారి అవుతుంది. ఎంతో సౌకర్యంగా ఉంటుంది. బీటీ రోడ్డు వేయకపోవడంతో మట్టి రోడ్డుపై గుంతలు పడి వాహనాలకు ఇబ్బందిగా మారింది.

అధ్వానంగా రోడ్లు..

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలలో శివారు కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా తయారయ్యాయి. అధిక భాగం ఇప్పటికి మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. వర్షాలకు గుంతలు పడి నీరు నిలిచి కాలనీ వాసుల రాకపోకలు అసౌకర్యంగా మారింది. మామిడిపల్లి శివారులోని సరస్వతి నగర్, ఆదర్శ నగర్, శ్రీరామ కాలనీ, యోగేశ్వర కాలనీ, పెర్కిట్ శివారులోని తిరుమల కాలనీ, శ్రీనివాస నగర్, విద్యానగర్ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లు అధ్వారంగా తయార య్యాయి. దీంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు రోడ్డుపై అడ్డుగ పడివున్న చెట్టును వేల్పూర్ ఎస్సై సంజీవ్ సూచన మేరకు జాన్కంపేట్ విడిసి సభ్యులు తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించారు.

కోతకు గురైన రాణంపల్లి చెరువు కట్ట

రుద్రూరు మండలంలోని రాణంపల్లి ఊర చెరువు నిండుకుండలా మారడంతో కట్ట కోతకు గురైంది. గమనించిన స్థానికులు అధికారులకు తెలియజేయగానే స్పందించి కోతకు గురవుతున్న కట్టను సరి చేశారు.

గోదావరిలో కొట్టుకుపోతున్న గేదెలను కాపాడిన జాలర్లు

మండలంలోని నాళేశ్వర్‌లో గోదావరిలో కొట్టుకుపోతున్న రెండు గేదెలను స్థానిక జాలర్లు కాపాడారు. గోదావరి తీరంలో గేదెలు మేతకు వెళ్లగా నది ప్రవాహం పెరగడంతో రెండు గేదెలు కొట్టుకుపోసాగాయి. దీంతో అక్కడే ఉన్న పెద్దబోయి సురేష్, శ్రీధర్ అనే జాలర్లు తెప్పల పై వెళ్లి నదిలో కొట్టుకుపోతున్న గేదెలను ఒడ్డుకు చేర్చారు. దీంతో రైతులు అభినందించారు.

మద్నూర్ మండలంలో నీట మునిగిన పంటలు...

ఉమ్మడి మద్నూర్ మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల సోయా పంట నీట మునిగిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలం నుంచి గోజే గావ్ వెళ్ళే బ్రిడ్జిపై వరద నీళ్ల భారీగా ప్రవహించడంతో గోజే గావ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దతడుగు జుక్కల్ మధ్య రోడ్డుపైనుంచి వాగు ప్రవహించడంతో అధికారులు జుక్కల్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. డోంగ్లి మండలం వాడి గ్రామం వాగు ప్రవహించడంతో లింబూర్ వాడి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కుర్లా గ్రామంలో వరద నీళ్ల రావడంతో అంగన్ వాడి కేంద్రం చుట్టూ నీళ్ల నిలిచిపోయాయి. ఉమ్మడి మద్నూరు మండలం తాసిల్దార్ ముజీబ్ ఎంపీడీవో రాణి, వ్యవసాయ అధికారి రాజు ఆయా గ్రామాలను తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.


పిట్లం-నారాయణఖేడ్ రాకపోకలు బంద్

మండలంలో బారి వర్షాలకు ఒక్క సారిగా వరద నీరు కాకివాగుకు చెరడంతో బ్రిడ్జిపై నుండి వరద నీరు ఉధృక్తంగా ప్రవహించడంతో పిట్లం-నారాయణఖేడ్ గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.సోమవారం ఉదయం నుండి మండల స్థాయి అధికారులు వాగులు వద్ద సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు.ఎంపిడిఓ రఘు, కార్యదర్శి బలరాం, పోలీసులు కాకివాగు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహం ఉండడంతో రోడ్డుకు అడ్డంగా టాక్టర్‌లు పెట్టి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండ ముందస్తు జాగ్రతలు చెపట్టడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చెస్తున్నారు.మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు బారి వర్షానిక పోంగి పోర్లుతున్నాయి.


రైటప్:21బిఎన్‌పీ18: నాళేశ్వర్ గోదావరిలో కొట్టుకుపోతున్న గేదె


తిమ్మనగర్‌లో బ్రిడ్జిపై నుండి పొంగి పోర్లుతున్న వరద నీరు

డీజే సౌండ్ బాక్సులకు అనుమతి లేదు


నందిపేట శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడతున్న ఎస్ఐ శ్యామ్ రాజ్

నందిపేట/ముప్కాల్/నవీపేట/ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఉత్సవాలలో డీజే సౌండ్ బాక్సుల ఏర్పాటుకు అనుమతి లేదని ఎస్ఐ శ్యామ్ రాజ్ సోమవారం నందిపేట పోలీస్ స్టేషన్ వందర ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డీజేలు పెడితే వాటిని స్వాధీనం చేసుకొని కోర్టుకు అప్పజెప్పుతామని,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ వివిధ యువజన సంఘాల సభ్యులు, గణేష్ మండళ్ల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

వినాయక చవితి పండగ నేపథ్యంలో మండపాల వద్ద, నిమజ్జనం వేళ డీజేలకు అనుమతి బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వహకులతో శాంతి సమావేశంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శైలేందర్, పోలీస్ బృందం పాల్గొన్నారు.

నవీపేట మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు డీజేలు పెట్టకూడదని ఎస్ఐ తిరుపతి తెలిపారు. కాద ఇష్టాను సారంగా పెడితె చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హజరుకానున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు సమావేశానికి సకాలంలో హజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

వేల్పూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ బాధితుడు వేల్పూర్‌కు చెందిన నిషాద్ బేగాం కుమారుడు అబుబాకర్ కుటుంబానికి వేల్పూర్ హెల్పింగ్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అబుబాకర్ కిడ్నీ సమస్యతో హైదారబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సకు ఐదులక్షలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో పేద కుటుంబానికి చెందిన నిషాద బేగం కుటుంబానికి హెల్పింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అర్గుల్ లో ఘనంగా చెన్నారాయుడు పల్లికి సేవా

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం సాయంత్రం చెన్నారాయుడు పల్లికి సేవను భక్తులు, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం చెన్నారాయుడు పల్లికి సేవను ఊరేగింపు నిర్వహించగా భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రాజేశ్వర్, క్యాషియర్ రవీందర్, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒకే చోట ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు


ఒకే చోట ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు

మోస్రా,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలం చింతకుంట శివారు అటవీ ప్రాంతంలో కొలువైన సిద్దేశ్వర ఆలయం రుక్మిణి విఠలేశ్వర ఆలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఏనుగు రవీందర్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఒకే ఫొటోలో కనిపించి ప్రత్యేక పూజలు చేసి కాగడ హారతిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు


పునరావాస కేంద్రానికి తరలింపు

ఎడపల్లి,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన ఐదు నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతినడంతో వారిని గ్రామంలో ఏర్పాటు చేసిన పాఠశాలలోని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన దూళి పాల లింగయ్య, బుడ్డ చిన్న అబ్బయ్య, పెంట చిన్న సాయిలు, కుమ్మరి భూమయ్యలకు చెందిన నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిని కూలిపోవడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వర్షాలు ముగిసే వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

వేల్పూర్ ,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షయ వ్యాధి గ్రస్తులకు స్థానిక వైద్యాధికారి మీనా ఆధ్వ ర్యంలో న్యూ ట్రిషన్ కిట్లను సోమవారం పం^ిణీ చేశారు. ఈ కార్యక్రమలో సూపర్ వైజ ర్‌లు గౌస్, పీహెచ్‌ఎవో నారాయణ, సూపర్ వైజర్లు ఎస్తేరు, తబితలు ఉన్నారు.

ముగిసిన హరినామ సప్తాహ

మోస్రా,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన నవనాథ్ సిద్దేశ్వర ఆలయం నవనాథ్‌లు గోరక్ నాథ్, జలంధర్ నాథ్, చరపట్ నాథ్, ఆప బంఘన నాథ్, కానిషా నాథ్, మంచిందర్ నాథ్, దారంగి నాథ్, రేవనాథ్, చర్తినాథ్, విఠల్ రుక్మిణిబాయి ఆలయంలో శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాసం సప్తాహ ముగింపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్న పండుగను చింతకుంట, తిమ్మాపూర్ గ్రామస్థులు సమిష్టిగా కలిసి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఏనుగు రవీందర్ రెడ్డిలు ఆలయాన్ని సందర్శించారని ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు కురుమంగలి లింగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అక్కమొల్ల సాయిలు, సెక్రటరీ రాములు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ, దయానంద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కోర్వ గంగాధర్, గిరీషం రెడ్డి, రాంరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


జక్రాన్‌పల్లిలో సైన్స్ దినోత్సవం

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ భవన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల శ్రీధర్, జెస్సు అనిల్ న్యాయవాదులకు హెల్త్ కార్డులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశా ధికారి గజ్జెల చైతన్య, న్యాయవాదులు లోక భూపతిరెడ్డి, కే. గంగారెడ్డి, వి. జగదీశ్వ ర్‌రెడ్డి, ఎస్ శ్రీధర్, క్రిష్ణపండిత్, చిల్క కిట్ట య్య, జగ దీష్, తాజుద్దిన్, జగన్, జీవన్, అశోక్, మో హన్ తదితరులు పాల్గొన్నారు.

షీటీంను ఆశ్రయించండి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై

వేల్పూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఈవ్ టీజింగ్ వేధింపులకు గురైతే పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సంజీవ్ సోమవారం సూచించారు. షీటీం నెంబర్ 87126 59795, లేద 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో కేజీబీవీ ప్రత్యేకాధికారణి వినోద, సబ్ డివిజన్ షీటీం కానిస్టేబుల్‌లు విఘ్నేష్, సుమతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


రుద్రూర్ బొప్పాపూర్ మధ్యన రోడ్డు


నిండుకుండలా మారిన మంజీర నది


మంజీరలోకి వదులుతున్న కౌలాస్‌నాలా ప్రాజెక్టు నీరు


బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న మంజీర వరద


నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్న దృశ్యం

ఉమ్మడి జిల్లాలో

ఉప్పొంగిన వరద

- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ఎడతెరపి లేని వాన
- ప్రాజెక్టుల్లోకి భారీగా చేరుతున్న వరద
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- అప్రమత్తమైన ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులు

ఉమ్మడి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత వారం రోజులుగా ఎడతెరిపి లేని వానతో ప్రాజెక్టుల్లో భారీగా వరద రావడంతో నిజాంసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల గేట్లను ఎత్తివేశారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

నిజాంసాగర్ /బోధన్/ సాలూర/ కోటగిరి/ నాగిరెడ్డిపేట/ పెద్ద కొడప్‌గల్/ మద్నూర్/ జుక్కల్/ ఎడపల్లి/ మహమ్మద్‌నగర్/ మెండోర, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో నికి భారీ వరద నీరు వస్తుండటంతో నీటి పారుదల శాఖ అధి కారులు సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్టు వీఆర్ నెంబర్ ఐదులోని ఏడు గేట్ల నెత్తి నీటిని మంజీరా నదిలోనికి వదిలి వేస్తున్నారు. మంజీరా వెంటా ఉ ధృతంగా వరద నీరు వస్తూ ఉండటంతో వీఆర్ నెంబర్ నాలుగు లోని ఆరు గేట్లను ఎత్తి వరద గేట్ల ద్వారా ఒక లక్ష 25 వేల క్యూ సెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదిలి వేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు 17.802 టీఎంసీలకు గాను 15.307 టీఎంసీల నీటిని ప్రాజె క్టులో నిలువ ఉంచుతున్నారు. సింగూరు ప్రాజెక్టులోనికి ఎగువ నుంచి వరద నీరు వస్తు ఉండటంతో ఈనెల 13వ తేది నుంచి క్రమేపిగా ఐదు క్రషర్ గేట్ల ద్వారా 43 వేల 634 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలో వదలడంతో నిజాం సాగర్‌లోనికి వరద నీరు మరింత ఉధృతంగా మంజీరా వంటా వచ్చి చేరుతుంది. సింగూరు ప్రాజెక్టులో 29.917 టీఎంసీలకు గాను 19.917 టీఎంసీల నీటిని నిల్వ చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రమాద అంచుకు చేరడంతో నీటి పా రుదల శాఖ ఎన్‌డీఎస్‌ఏ ఇంజనీరింగ్ అధికారుల బృందం సిం గూరు ప్రాజెక్టులో 17 టీఎంసీల నీటి నిల్వలే నిల్వ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటిని క్రష్ట్ జెన్కో గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తు న్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి భారీ వరద నీరు రావడంతో అధికార యంత్రాంగం 13 గేట్లు ఎత్తి వేయడంతో ఉభయ జిల్లాల సందర్శకులతో ప్రాజెక్టు రహదారులు కిటకిటలాడాయి. ప్రాజెక్టు వరద గేట్ల వద్దకు వెళ్లకుండా పోలీసులు సందర్శకులను నిషేధించారు. బోధన్/సాలూరలో కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. బోధన్ మండలంతో పాటు సాలూర తదితర డివిజన్‌లోని అన్ని మండలాల్లో వాగులు, వంకలు ఉప్పొంగిపోయాయి. హంగర్గ శివారులో పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరి పంటలు దెబ్బతిన్నాయి. శనివారం ఉదయం నుంచి గతమూడురోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొర్లడంతో పాటు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.సాలూర అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద ఉన్న కింద బ్రిడ్జిపై నుండి మంజీర పొంగిపొర్లింది.

● అధైర్య పడవద్దు ఆదుకుంటాం: బోధన్ ఎమ్మెల్యే

కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.పట్టణంలోని పలులోతట్టు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పర్యవేక్షించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. కోటగిరి మండలంలో 145.2మి.మీటర్ల వర్షపాతం నమోదు కాగా పోతంగల్ మండలంలో 104.2మి.మీ వర్షపాతం నమోదైంది. ఆదివారం రాత్రి నుంచి మంజీర నదికి వరద పెరగడంతో పాటు సోమవారం మధ్యాహ్నం వరకు బ్రిడ్జిని తాకే విధంగా వరద ప్రవాహం కొనసాగింది. లోతట్టు ప్రాంతాలన్ని జలమయయ్యాయి. భారీ వర్షానికి సుంకిని, బోధన్ రహదారి అధ్వానంగా మారి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. మండలంలోని యాద్గార్ పూర్, వల్లభాపూర్ చెరువుల అలుగులు వెళ్లాయి. ఉమ్మడి మండలాల్లో ఆయా శాఖల అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నాగిరెడ్డిపేటలో కురు స్తున్న భారీ వర్షాల కారణంగా, సింగూరు ప్రాజెక్టు నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు అధికారులు విడుదల చేస్తుండ డంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో నాగిరెడ్డి పేట మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంతానికి చెందిన వివిధ గ్రామాల్లో వరి పంటలు నీటమునిగాయి. పోచారం ప్రాజెక్టు పొంగి పొర్లుతూ ప్రాజెక్టు కట్టపై నుంచి వరద నీరు అలుగు పారుతూ మంజీరా నదిలోకి వెళుతుండడంతో మంజీరా నది వరద నీటితో ఉప్పొంగి ప్రవహి స్తోంది. పంటలు ముంపుకు గురైన రైతులు ఆందోళన చెందొద్దని నీట మునిగిన పంట పొలాలు త్వరగా తేలెందుకు ఎమ్మెల్యే తీవ్ర కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.పెద్ద కొడప్‌గల్ మండలంలో ఆది వారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు భారీగా వర్షం కురిసింది.భారీగా కురిసిన వర్షానికి మండలంలోని విఠల్‌వాడీ తాండ వద్ద గల వాగుకు వరదనీరు పోటెత్తడంతో వంతెన కూలిపోయింది. దీంతో విఠల్‌వాడీ- విఠల్‌వాడీ తండా, లింగంపల్లి గ్రామాల మధ్యన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం పూట వంతెనను దాటకుండ పోలీసులు, రెవిన్యూ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో వరదలు వచ్చి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. వేల ఎకరాల సోయా పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలం నుంచి గోజేగావ్ వెళ్లేలో లెవెల్ బ్రిడ్జిపై వరద నీళ్లు భారీగా ప్రవహించడంతో గోజే గావ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రాణాకలాన్ గ్రామ శివారులో ఉన్న అలీసాగర్ రిజర్వాయర్‌లోకి అధికంగా వర్షపు నీరు రావడంతో సోమవారం ఇరిగేషన్ అధికారులు స్పందించి రెండు గేట్లనుఎత్తి దిగువకు నీరు వదిలారు. జుక్కల్ మండలం కౌలాస్ నాలా ప్రాజెక్టు పూర్తిగా నీరు నిండడంతో సోమవారం రోజు ఐదు గేట్ల ఎత్తి మంజీరాలోకి నీరు వదిలిన అధికారులు కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసినందున కౌలాస్‌నాలాప్రాజెక్టు నీటిమట్టం పూర్తిస్థాయి లో నిండడంతో సంబంధిత అధికారులు మంజీరా నదిలోకి గేట్లు ఎత్తి అవుట్ అవుట్ ఫ్లో 12,627 టీఎంసీల నీరునదిలోకి వదిలినట్లు అధికారులు తెలిపారు. మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం రిజర్వాయర్‌కు ఎగువ నుంచి నీరు వచ్చి చేరడంతో నిండుకుండను తలపిస్తుంది.

ఎస్సారెస్పీని సందర్శించిన సబ్ కలెక్టర్

మెండోరలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఆర్మూర్ సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేయడంతో ప్రాజె క్టును సందర్శించి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో ఔట్ ఫ్లో వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తు గేట్ల ద్వారా నీటిని ఎక్కువగా వదిలినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు


హంగర్గలో పంట పొలాల్లోకి చేరిన వరద నీరు


విఠల్‌వాడీ తండా వద్ద తెగిపోయిన వంతెన


అలీసాగర్ గేట్లు ఎత్తివేసిన దృశ్యం


గోజేగావ్ గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు


బంజారా గ్రామం వద్ద మంజీరా నీటితో నీట మునిగిన పంటలు


పెద్ద తడుగూర్ జుక్కల్ రహదారి నిలిపివేసిన దృశ్యం


ప్రాజెక్టును సందర్శిస్తున్న ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా


పొతంగల్ వద్ద మంజీర నదికి కొనసాగుతున్న వరద


గుల్లస్తి గేటు వద్దనే నీటిని ఆస్వాదిస్తున్న సందర్శకులు


రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జిపైకి వెళ్లేందుకు పోసిన మొరం


సింగితం రిజర్వాయర్ అలుగు పారుతున్న దృశ్యం

ఎస్సారెస్పీ గేట్ల ఎత్తివేత

- గరిష్ట స్థాయికి చేరిన ప్రాజెక్టు నీటిమట్టం
- ప్రాజెక్టులోకి భారీగా చేరిన వరద
- 34 గేట్ల ఎత్తివేత
- నీటిని విడుదల చేసిన ప్రాజెక్టు అధికారులు


నీటిని విడుదల చేస్తున్న ప్రాజెక్టు ఎస్ఈ, ఈఈ


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

మెండోర ,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరడంతో ఎస్సారెస్పీ 34 గేట్లను ఎత్తివేయడంతో గోదావరిలో నీరు పరవళ్లు తొక్కింది. సోమవారం ఉదయం పదకొండు గంటలకు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్‌రావు గుప్తా , ఈఈ చక్రపాణి ప్రాజెక్టు అధికారులు గేట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసి గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. ఉదయం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 1 లక్ష 51.931 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు 9 గేట్ల ద్వారా 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేసారు. గంట గంటకు వరద ఉధృతి ఎక్కువగా రావడంతో ప్రాజెక్టు 24 గేట్లను ఎత్తివేశారు. 24 గేట్ల ద్వారా 75వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసారు. సాయంత్రం ప్రాజెక్టు 34 గేట్లను ఎత్తి 1 లక్ష 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎస్కేప్ గేట్లను ఎత్తి ఐదు ఎస్కేప్ గేట్ల ద్వారా 3300 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 4700 క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. వరద కాలువ ద్వారా 18వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1089.00 అడుగుల (74 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుండి గేట్ల ద్వారా నీటి విడుదల పూజ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు వంశీ, రవి, గణేష్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

● కన్నాపూర్ చెరువు వాగుతో ఇబ్బందులు

రామారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన మా అవస్థలు ఎవరు పట్టించుకోని స్థితిలో ఉన్నారని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామస్తులు వాగును చూస్తూ కంటతడి పెట్టుకుంటున్నారు. కన్నాపూర్ రోడ్డుపై చెరువు వాగు రోడ్డుపై వర్షం నీరు వెళ్లడంతో రైతులకు , ఉపాధ్యాయులకు, చదువులు చదివే విద్యార్థులకు, రాకపోవులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో రామారెడ్డి మండల కేంద్రం మీదుగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్ళాల్సి వస్తుందని ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆవేదనతో ప్రజలు వాపోతున్నారు. రోడ్డు పై వర్షం నీరు వెళ్లడంతో వాహనాలను మూడు రోజుల పాటు వెల్లడంలేదని వాపోతున్నారు. ఇకనైనా జహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పట్టించుకోని బైపాస్ రోడ్డు వేయాలని రైతులు, ప్రజలు, మహిళలు, యువతీ యువకులు కోరుతున్నారు.

గంగమ్మ వాగు బ్రిడ్జిపై వాహనాలరాక పోకలు

రామారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కావడంతో గత వారం రోజులుగా బస్సులు, లారీలు, వాహనాలు నడుపుతున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హయాంలో మూడు కోట్ల 90 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టగా కాంట్రాక్టర్ పనిచేసిన వాటికి బిల్లులు సక్రమంగా రాకపోవడంతో చేతులు ఎత్తేసి వెళ్లిపోయారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు పనులు త్వరగా చేయించారు.

భారీవర్షం.. అతలాకుతలం

» జలమయమైన లోతట్టు ప్రాంతాలు
» ఇళ్లలోకి చేరిన నీరు
» పలుచోట్ల కూలిన ఇళ్లు

మహమ్మద్‌నగర్, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలు అతలాకుతమయ్యాయి. మహ్మద్ నగర్ మండలంలో చాలాగ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటినితో నిండిపోగా పలు గ్రామాల్లో ఇళ్లలోని వర్షపు నీరు చేరింది. కొన్నిగ్రామాల్లో వాగులు ఉధృతంగా పరుతుండటంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ఎప్పటికప్పుడు మండలంలో రెవిన్యూ, పోలీసు శాఖ అధికారులు సందర్శిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నారు. మండలంలోని తూంకీపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోగా తహసీల్దార్ సవాయిసింగ్, దీప్తి, నాయబ్ తహసీల్దార్ క్రాంతి, ఆర్ఐ పండరి ట్రాక్టర్ ద్వారా గ్రామానికి చేరుకుని గ్రామస్తులకు సహాయక చర్యలు చేపట్టారు. దళితవాడలో ఇళ్లలోని నీరు వచ్చి చేరడంతో వారిని పాఠశాలకు తరలించి భోజన వసతిని కల్పించారు. కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. మండలంలోని గాలిపూర్ చెరువు కట్ట తెలిపోవడంతో పంట పొలాలు నీటమునిగాయి. సింగితం రిజర్వాయర్‌కు నర్వ ప్రాంతంలో బుంగపడటంతో వాగులోకి నీరు వృధాపోతోంది. గతంలో ఇదే ప్రాంతంలో బుంగపడగా కాంట్రాక్టర్ వేసిన ఇసుక బస్తాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. మండలంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోన్నారు. పంటలు నీట మునగడంతో ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు


తూము నుంచి వృథాగా పోతున్న నీరు

నసురుల్లాబాద్: నస్రులాబాద్ మండలంలోని గ్రామాల్లో వర్షానికి చెరువులు నిండిపోయాయి. తూములు, అలుగులు పొంగిపొర్లి పారడంతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. మిర్జాపూర్ అలుగు పొంగిపొర్లడంతో మిర్జాపూర్ దుర్కి గ్రామాల మధ్య రాకపోకలను అధికారులు ట్రాక్టర్ అడ్డంపెట్టి నిలిపివేశారు.

పెద్దకొడప్‌గల్: మండలంలో కురిసిన భారీగా వర్షాలకు ఆయా గ్రామాల చెరువులలోకి భారీగా వరదనీరు చేరింది. బోసిపోయిన చెరువులు కళకళలాడుతున్నాయి. బేగంపూర్ చెరువుకు భారీగా వరద చేరింది. తూము మూయకపోవడంతో నీరు వృధాపోతోంది. ఈ విషయాన్ని గ్రామస్థులు ఇరిగేషన్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకరావడంతో సిబ్బంది వచ్చి తూంను మూసివేసి నీటి వృధాను అరికట్టారు.


మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్రలీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్

'న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం'

కామారెడ్డి,ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తుందని, వారి సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తాను తీసుకెళ్తానని టీపీసీసీ రాష్ట్రలీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ హామీఇచ్చారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లాస్థాయి లీగల్ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పొన్నం అశోక్‌గౌడ్ పాల్గొన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జ్యూడిషియల్ కమిటీ ఏర్పాటు చేయాలని, న్యాయవాదుల మెడిక్లెయిమ్ రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచాలని 41 ఏ సీఆర్‌పీసీని వెంటనే రద్దుచేయాలని, కామారెడ్డి జిల్లాలో శాశ్వత కోర్టు బిల్డింగ్‌ని నిర్మించాలని జిల్లా లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్‌గౌడ్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు,నాయకులు ముబిన్,వెంకటేశ్వర్ రెడ్డి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు నందారమేష్, న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌గోపాల్‌రావు, నరసింహారెడ్డి, న్యాయవాదులు ఉన్నారు.

అనాథ వృద్ధురాలిని ఆసుపత్రిలో చేర్చిన మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్

కామారెడ్డిటౌన్,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి రైల్వేస్టేషన్‌లో అనారోగ్యం బారిన పడిన శంకుతలఅనే వృద్ధురాలిని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆసుపత్రిలో చేర్చారు. ఆహారం లేక నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్ధురాలిని జీజీహెచ్ ఆసుపత్రికి స్వయంగా తీసుకెళ్లి చికిత్స అందేలాచూశారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ ఇతర కూడళ్ల వద్ద ఉంటున్నవారిని వృద్ధాశ్రమానికి తరలించాలని అధికారులు కోరారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలం గొల్లపల్లి గ్రామంలో శివాలయం, కాశీవిశ్వేశ్వరస్వామి, రాజరాజేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయాల్లో అభిషేకాలు చేసిన శివాలయం ఆలయం ఆవరణలో శ్రీ హనుమాన్ ఆలయం వద్దకు శివుని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రెడ్డి మల్లేష్, పాల మల్లేష్, నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామారెడ్డి, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడారు. వర్షాకాలంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

మద్నూర్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో డోంగ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీలేఖ ఆధ్వర్యంలో ఉమ్మడి మద్నూర్ మండలంలోని వాడి, లింబూర్, కోడ్చీర, కుర్లా, చిన్న ఎక్లారా, గ్రామాలలో ప్రజలు వర్షాలతో అనారోగ్యం పాలు కాకుండా ముందు చర్యగా వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి మందులు పంపిణీచేశారు.

జుక్కల్‌లో శాంతి కమిటీ సమావేశం

జుక్కల్, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): గణేష్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై నవీన్‌చంద్ర అన్నారు. సోమవారం జుక్కల్ మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని అన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ పెడితే కేసులు నమోదు చేస్తామని సూచించారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే ఎంతటి వారైనా వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలి

జుక్కల్, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో బీసీ బాలికల ఇన్‌చార్జి హాస్టల్ వార్డెన్‌తో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జుక్కల్ బాలికల హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్ లేక విద్యార్థులు సతమతమవుతున్నారని సోమవారం ఆందోళన చేపట్టారు. వార్డెన్ హెడ్ క్వార్టర్‌లో ఉండాల్సి ఉండడం లేదని, బాలికలకు అత్యవసర సమయంలో ఇబ్బందులు అందుబాటులో ఉండడం లేదని చెప్పారు. రెగ్యులర్ వార్డెన్‌ను యమిస్తే బాలికల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. మెనూ ప్రకారము భోజనాలు పెట్టడం లేదని, పెట్టిన భోజనము నాణ్యతగా ఉండడం లేదని ఆరోపించారు. బాలికలు తమ సమస్యలను ఎవరికీ చెప్పుకోలేకపోతున్నారని చెప్పారు. హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్ నియమించాలని జుక్కల్ గ్రామస్థులు డిమాండ్ చేశారు.

ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వాగు


ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న వరద

గాంధారి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి రహదారులపై ప్రవహిస్తున్నాయి. సోమవారం మండలంలోని సర్వాపూర్ గ్రామ సమీపంలోని కామారెడ్డి- బాన్సువాడ ప్రధాన రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కామారెడ్డి- బన్సువాడ వెళ్లే ప్రయాణీకులు, వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయి. దింతో బస్సులు కూడా వెళ్లలేకపోవడంతో తిరుగు ప్రయాణాలు చేపట్టారు. ఎస్సై ఆంజనేయులు వాగు వద్దకు సిబ్బందితో చేరుకుని అటువైపు ఎవరిని వెళ్లనీయకుండా చర్యలు తీసుకున్నారు.

లోలెవల్ వంతెనపై నీటి ప్రవాహం

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి-వెల్లుట్ల మార్గమధ్యంలో ప్రధాన రహదారిపై లో లెవల్ వంతెనపై కళ్యాణీ వాగు ఉద్రిక్తంగా ప్రవహించడంతో సోమవారం ప్రమాదకరగా మారింది. స్థానికులు ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తగా కంచె ఏర్పాటు చేశారు. దింతో రాకపోకలు ఈ రోడ్డుపై నిలిచిపోయాయి. ప్రతి యేడాది వర్షాకాలంలో ఈ మార్గంలో ప్రయాణించే తిమ్మారెడ్డి, రత్నాపూర్, తిమ్మారెడ్డి తాండా, వెల్లుట్ల తదితర గ్రామ ప్రజలకు అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోలెవల్ వంతెన ఎత్తు పెంచి నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ప్రభుత్వాలు మారిన వంతెన నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడుతున్నారు. ఎల్లారెడ్డి నుంచి గ్రామాలకు వెళ్లాలంటే బొగ్గుడిసే అన్నాసాగర్ మీదుగా సుమారు 15కిలోమీటర్ల చుట్టూ తిరిగివెళ్లాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ఇస్రోజివాడి రైతు వేదికలో రైతు నేస్తం

కామారెడ్డిరూరల్, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): ఇస్రోజివాడి గ్రామంలోని రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని సోమవారం ఏఈవో దేవేంద్ర తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

ఎల్లారెడ్డిరూరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శివపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా పరిశీలించారు. లబ్దిదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

సోమలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న కాసుల బాలరాజు


పూజలు చేస్తున్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు

నసురుల్లాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ శివారులో గల సోమలింగేశ్వర ఆలయాన్ని సోమవారం రాష్ట్ర ఆగ్రోఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, సోమవారాలను పురస్కరించుకొని సోమలింగేశ్వర ఆలయని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, మోహన్ నాయక్, నార్ల సురేష్, నార్ల రవీందర్ ఉన్నారు.

విద్యతోపాటు క్రమశిక్షణ అవసరం

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): విద్యాభ్యాసం చేసే చిన్నారులకు చదువుతో పాటు సంస్కారం అవసరమని పెద్ద కొడ్ప్‌గల్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలీస్ కళాబృందం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడారు. బాలికలకు విద్యతో పాటు సంస్కారం అవసరమని, ఫోన్లను అవసరం ఉన్నంతమేరకే వాడుకోవాలని, పనికి రానిచాటింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. దీంతో పాటుగానే ఫోన్లలో గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింక్‌లను ఓపెన్ చేయకూడదని, ఎవరైనా ఓటిపిలు అడిగితే చెప్పరాదని సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీస్‌సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత, షీటీం సభ్యులు తిరుపతి, ప్రభాకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి

ఆది బసవేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో గల ఆది బసవేశ్వర ఆలయాన్ని శ్రావణ మాస చివరి సోమవారం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు సాయిబాబా, మోచి గణేష్, రమేష్ యాదవ్, నర్సాగౌడ్, శివసూరి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బోర్లం ఆది బసవేశ్వర ఆలయంలో శ్రావణ మాస చివరి సోమవారం సందర్భంగా భక్తులు ఉదయం నుండే ఆది బసవేశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు భాగ్యశ్రీ డ్రెస్సెస్ నిర్వహకులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

'పరిపాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి'

బాన్సువాడటౌన్: సీఎం రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. సోమవారం బాన్సువాడ పట్టణానికి విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లులో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

సర్వపూర్ హనుమాన్ ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్: మండలకేంద్రంలోని గ్రామ శివారులో గల సర్వాపూర్ అంజనేయస్వామి ఆలయానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేకపూజలు చేశారు. గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, కనుగుంట్ల శ్రీను, మంగలి సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పిట్లంలోని కంబాపూర్- గోద్మిగాం గ్రామాల మధ్య గల బ్రిడ్జి కొట్టుకుపోవడంతో నిలిచిన రాకపోకలు


బాన్సువాడ-బోర్లం రోడ్డును పరిశీలిస్తున్న సీఐ

దంచికొడుతున్న వానలు

» అలుగు పారుతున్న కల్కి చెరువు
» పాఠశాలలు, రోడ్లు, కార్యాలయాల్లోకి వర్షపు నీరు
» పరిస్థితిలను పర్యవేక్షిస్తున్న అధికారులు

బాన్సువాడటౌన్, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ డివిజన్ పరిధిలో వానలు దంచి కొడుతున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కురియడంతో చెరువులు, వాగులు, వంకలు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. బాన్సువాడ కల్కి అలుగు పారుతోంది. బాన్సువాడ-బోర్లం రోడ్డుపై వరదనీరు ప్రవహిస్తోంది. కాగా సీఐ అశోక్ బాన్సువాడ - బోర్లం దారిలో పరిస్థితులును దగ్గరుండి పరిశీలించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వాహనదారులను దారి మళ్లించారు. ప్రజలు నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ కొనబాన్సువాడ పాఠశాలలో వర్షపు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. పెద్దపూల్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలోకి నీరు వచ్చిచేరింది. అధికారులు కార్యాలయంలోకి అడుగు కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది. మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.


బాన్సువాడ ఎక్సైజ్ కార్యాలయంలోకి వరద నీరు దృశ్యం

బాన్సువాడ రూరల్: మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. మండలంలోని ఇబ్రహీంపేట్, సంగోజీపేట్, కోనాపూర్, హన్మాజీపేట్ బోర్లం, పోచారం గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతున్నాయి.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా


టీఎల్ఎం మేళా నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి,ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): పట్టణకేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో సోమవారం టీఎల్ఎం మేళాను ఎంఈవో లింగాపురం రాజు ప్రారంభించారు. అనంతరం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన బోధన ఉపకరణాలు తయారు చేసుకొచ్చి మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ప్రదర్శించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు విగ్నేశ్వర రెడ్డి, సత్యనారాయణ, శివ నర్సింహారావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

కామారెడ్డిటౌన్,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ స్పేస్ సాంకేతిక విద్యారంగంలో ఎస్‌పీఆర్ విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. నేషనల్ స్పేస్ ఐడియతన్ వికసిత్‌భారత్ ఐఐటీ అండ్ ఇస్రో తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ టెక్నాలజీస్ అండ్ ఎర్త్, బియాండ్ 2025 పోటీల్లో 400పైగా పాఠశాలలు పాల్గొనగా 100 పాఠశాలలు ఎంపికయ్యాయి. స్మార్ట్‌బిన్ క్యూఆర్ కోడ్ అనే అంశంపై ప్రాజెక్ట్ చేసి జాతీయస్థాయిలో జిల్లాకేంద్రంలోని ఎస్‌పీఆర్ విద్యార్థులు కౌశిక్, రాణా మహదేవ్‌లు, ఐస్పేస్ ఫౌండర్ సీఈవో సూర్యకమల్ పర్యవేక్షణలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని పొందారని పాఠశాల చైర్మన్ యాజమాన్యం సభ్యులు తెలిపారు.


విఠల్‌వాడిలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన బ్రిడ్జి

విడవని వాన

(5వ పేజీ తరువాయి)

ప్రవహిస్తుండడం చెరువులు,కుంటలు పొంగిపోర్లుతుండడం, ప్రాజెక్ట్‌ల నుంచి నీటి విడుదల చేస్తుండడతో పరివాహక ప్రాంతాల్లోని పంట చేన్లలోకి వర్షపు,వరదనీరు వచ్చి చేరి పంటలునీటమునిగాయి. బిచ్కుంద, బీర్కూర్,బాన్సువాడ, పెద్దకొడప్‌గల్, పిట్లం, జుక్కల్,మద్నూర్,నాగిరెడ్డిపేట,లింగంపేట,ఎల్లారెడ్డి తదితర మండలాల్లోని ప్రాంతాల్లో సుమారు 900 ఎకరాలలో వరి,సోయా, మొక్కజొన్న,పత్తి పంటలు వరదనీటిలో మునిగిపోవడమే కాకుండా కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో పంట చేన్లలోకి భారీగా వరద నీరుచేరడంతో చెరువులను తలపిస్తున్నాయి.

నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్ట్‌ల గేట్లు ఎత్తివేత

జిల్లాతో పాటు ఎగువ ప్రాంతాన కురుస్తున్న వర్షాలతో వాగులు,వంకలు పోటెత్తుతుండడం, చెరువులు,ప్రాజెక్ట్‌లలోకి వరద భారీగా వచ్చిచేరుతుంది. జిల్లాలో వారం రోజుల కిందట నీరు లేక బోసిపోయిన పోచారం,నిజాంసాగర్, కౌలాస్‌ప్రాజెక్ట్‌లు వరద తాకిడితో జలకళను సంతరించుకుంటున్నాయి. రెండు రోజుల వ్యవధిలోనేనిజాంసాగర్,కౌలాస్‌ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండుకుంది.నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద పోటెత్తుతుంది. ప్రాజెక్ట్‌లోకి 75వేల క్యుసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.323 టీఎంసీలలో నీరు నిల్వ ఉంది.నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఏడు గేట్లు ఎత్తి దిగువకు 58 వేల క్యూసెక్కుల నీటిని మంజీరలోకి విడుదల చేస్తున్నారు. దీంతో మంజీర ఉధృతంగా ప్రవహిస్తుంది. కౌలాస్ ప్రాజెక్ట్‌లోకి 29,569 క్యుసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1.237 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.210 టీఎంసీలలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్ట్ 5 గేట్లు ఎత్తి దిగువకు 31,825 క్యుసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోచారం ప్రాజెక్ట్ సైతం పూర్తిగా నిండుకుని అలుగుదూకుతుంది. సింగితం,కళ్యాణి రిజర్వాయర్‌లు సైతం పూర్తిగా నిండుకోవడంతో దిగువకు నీటిని విడుదలచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600లకు పైగా చెరువులు పూర్తిగా నిండుకుని అలుగులు దూకుతున్నాయి.


బిచ్కుందలో వరద నీటిలో మునిగిన సోయాపంట


నదిలో చిక్కుకున్న గోర్లకాపరులను, గొర్లను కాపాడిన అధికారులు

పంటలకు పుష్కలంగా నీరు

» చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు

నిజాంసాగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రాజెక్టులు నిండాయని, ఇక పంటలకు పుష్కలంగా నీరు విడుదల చేయవచ్చని జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నిజాంసాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. నీటి నిల్వలు వరద గేట్ల ఎత్తివేతపై అధికారులతో సమీక్ష జరిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిజాంసాగర్, కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు నిండిపోయాయని, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటిని మంజీరా నదులోనికి విడుదల చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 1515 చెరువులు ఉన్నాయని, ఇప్పటివరకు 600 చెరువులు పూర్తిస్థాయిన నిండుకున్నాయని చెప్పారు. 915 చెరువులు 75శాతం నిండాయని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు 20గేట్లు ఎత్తి నీటిని వదిలేందుకు సన్నాహాలు చేస్తున్నామని, మంగళవారం గేట్లనేత్తేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే 20 గేట్ల మరమ్మతులు చేశామని ట్రయల్ రన్ చేశామని చెప్పారు. గేట్ల దిగువ ఉన్న రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంజీరా నదిలోనికి దిగవద్దని ఆయన సూచించారు.

వరదతో దెబ్బతిన్న పంటలు

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారు జామున వరకు మండలంలో కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. ఆరుతడి పంట కింద మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు సోయా, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలను సాగు చేశారు. అయితే ఒకే రోజు మండలంలో 10 సెంమీ పైగా వర్షపాతం నమోదు కావడంతో భారీగా వరద వచ్చింది. దీంతో పంటలు నేలకొరిగాయి. పత్తి, సోయా పంటకు భారీగా నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జుక్కల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల ప్రజలు వర్షాలు కుడుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జుక్కల్ మండల్ అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై నవీన్ చంద్ర తెలిపారు. సోమవారం రోజు మాదాపూర్ బ్రిడ్జిపై నీరు ప్రవహిస్తుండటంతో నీటిని పరిశీలించి బ్రిడ్జి పై నుండి వెళ్లకుండా ట్రాక్టర్‌లను రహదారిపై అడ్డంగా పెట్టారు. ప్రజలు బయటకు ఎవరు వెళ్ళవద్దని సూచించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

థియేటర్	సినిమా
దర్శన్	వార్-2
ప్రియా 70	వార్-2
ప్రియా 35	మహావతర్ నరసింహ

బాన్సువాడ

థియేటర్	సినిమా
మహేశ్వరి	వార్-2
వెంకటేశ్వర	కూలీ

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	140	170
వెన్‌కాబ్(కిలో)	130	160	190

